# సహకార వికాస సంస్థ

## 51వ వార్షిక నివేదిక

## 2025-26

సహవికాస/CDF


సహకార వికాస సంస్థ

55-1-131, సహవికాస కాలనీ, చింతగట్టు క్యాంపు వద్ద, హనుమకొండ - 506 015, తెలంగాణ

ఫోన్: 0870 - 298-2744

ఈమేల్: office@cdf-sahavikasa.net వెబ్‌సైట్: www.cdf-sahavikasa.net

## ధర్మకర్తలు (31 మార్చి 2026 నాటికి)


| | | |
|---|---|---|
| 1. | శ్రీమతి కె జయప్రద<br>అధ్యక్షులు | మాజీ అధ్యక్షులు;<br>నర్సంపేట మహిళా పొదుపు సమితి |
| 2 | శ్రీమతి ఎ రేవతి<br>కార్యదర్శి | అధ్యక్షులు;<br>కొత్తకొండ మహిళా పొదుపు సమితి |
| 3. | శ్రీమతి ఆర్ రాణి<br>కోశాధికారి | అధ్యక్షులు;<br>మడికొండ 2 మహిళా పొదుపు సమితి |
| 4. | శ్రీమతి కె ధర్మావతి | మాజీ అధ్యక్షులు;<br>మందపల్లి మహిళా పొదుపు సమితి |
| 5. | శ్రీమతి వి భాగ్యమ్మ | మాజీ అధ్యక్షులు;<br>బొల్లికుంట మహిళా పొదుపు సమితి |
| 6. | శ్రీమతి జి అరుణ | మాజీ అధ్యక్షులు;<br>హుస్నాబాద్ మహిళా పొదుపు సమితి |
| 7. | శ్రీమతి ఎ రమాదేవి | మాజీ అధ్యక్షులు;<br>శంకరపట్నం మహిళా పొదుపు సమితి |
| 8. | శ్రీమతి పి అరుణ | మాజీ అధ్యక్షులు;<br>హుజురాబాద్ మహిళా పొదుపు సమితి |
| 9. | శ్రీమతి యం ఉమ | మాజీ అధ్యక్షులు;<br>ఎల్కతుర్తి మహిళా పొదుపు సమితి |
| 10. | శ్రీమతి జి విమల | అధ్యక్షులు;<br>రాజగోపాల్‌పేట మహిళా పొదుపు సమితి |
| 11. | శ్రీమతి ఇ విజయలక్ష్మి | మాజీ సమన్వయకర్త;<br>సహవికాస |


### సూచిక


| | | |
|---|---|---|
| 1. | పొదుపు సంఘాలు ... | 5 |
| 2. | శిక్షణా కార్యక్రమాలు ... | 11 |
| 3. | పరిపాలన వ్యవహారాలు ... | 12 |
| 4. | ఆర్థిక వ్యవహారాలు ... | 12 |



## శ్రీ మామిడి రామారెడ్డిగారు, పద్మశ్రీ పురస్కార గ్రహీత - ఒక వ్యక్తికాదు వ్యవస్థ

సమాజంలో కొంతమంది వ్యక్తులు కేవలం వ్యక్తులుగా మాత్రమే ఉండరు, వారు ఒక ఆలోచన, ఒక విధానం, ఒక వ్యవస్థగా నిలుస్తారు. శ్రీ మామిడి రామారెడ్డిగారి పేరు వినగానే అలాంటి భావన కలుగుతుంది. వారి జీవన విధానం, పనితీరు, మాటతీరు ఇవన్నీ కలిపి ఒక సుస్థిరమైన వ్యవస్థను  నిర్మించాయి. అందుకే వారు ఒక వ్యక్తిగా కాకుండా ఒక వ్యవస్థగా కనిపిస్తారు.

శ్రీ రామారెడ్డిగారి పూర్తి పేరు శ్రీ మామిడి రామారెడ్డి. వీరు 1943లో శ్రీమతి నీలమ్మగారు, శ్రీ భోజిరెడ్డిగార్లకు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ గ్రామంలో జన్మించారు. వీరి భార్య పేరు శ్రీమతి శ్యామలగారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

శ్రీ రామారెడ్డిగారు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డిగ్రీ పట్టా పొందారు. అదే యూనివర్సిటీ నుండి జర్నలిజంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని కూడా పూర్తి చేశారు. అంతేకాకుండా, ఢిల్లీ యూనివర్సిటీలో, అమెరికాలోని ప్రిన్స్టన్ యూనివర్సిటీలో ఉన్నత అధ్యయనలు చేశారు.

సహకార ఉద్యమం, స్వచ్ఛంద ఉద్యమం, మరియు స్థానిక స్వపరిపాలన వంటి అంశాలపై ఆయనకు విశేషమైన ఆసక్తి ఉంది. ఆయన వృత్తి జీవితం 1965-66లో న్యూ ఢిల్లీలోని సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్‌లో రీసెర్చ్ అసోసియేట్‌గా ప్రారంభమైంది. ఆ తర్వాత 1966-67లో న్యూ ఢిల్లీలోని 'పేట్రియాట్' పత్రికలో రిపోర్టర్ మరియు సబ్ ఎడిటర్‌గా పనిచేశారు. స్థానిక పరిపాలనలో కూడా ఆయన క్రియాశీలకంగా పాల్గొన్నారు. 1967-70 మధ్య శంషాబాద్ గ్రామ పంచాయతీ అధ్యక్షుడిగా, 1970-76 మధ్య రాజేంద్రనగర్ పంచాయతీ సమితి అధ్యక్షుడిగా సేవలందించారు.

శ్రీ మామిడి రామారెడ్డిగారు 1975లో సహకార వికాస సంస్థను (సహవికాస) (Cooperative Development Foundation) హైదరాబాద్‌లో స్థాపించి 1975–99 వరకు చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు. సహవికాసను 2000 సంవత్సరంలో స్వకృషి పొదుపు సహకార ఉద్యమానికి మెరుగైన సేవలను అందించుటకు వరంగల్‌కు మార్చడమైనది. దీనికి 2000–2009 వరకు అధ్యక్షులుగా వ్యవహరించారు. 1990 నుండి మహిళా పొదుపు సంఘాలను, 1992 నుండి పురుషుల పొదుపు సంఘాలను ఏర్పాటు చేయడంలో వీరు కీలక పాత్రను పోషించారు. ఈ సంఘాలు పొదుపులు, అప్పులు మరియు బీమా సేవలను అందిస్తాయి. 1999లో ధాన్య విత్తన రైతు సంఘాలను, 2002లో భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా డేరీని, పాల సహకార సంఘాలను ములుకనూరులో ఏర్పాటు చేసినారు. 31 మార్చి 2026 నాటికి, సహవికాస తెలంగాణలోని వరంగల్ నగరం చుట్టూ 320 గ్రామాలలో 363 పొదుపు సహకార సంఘాలలో 1,58,000 మంది గ్రామీణ మహిళలతో 300 కోట్ల మొత్తం నిధులతో మరియు 250 పొదుపు సహకార సంఘాలలో 1,15,000 మంది పురుషులతో 280 కోట్ల మొత్తం నిధులతో కలిసి పనిచేస్తోంది.

సహకార చట్టాల రూపకల్పనలో రామారెడ్డిగారి పాత్ర అపారమైనది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1995లో ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం 1995 (APMACS చట్టం (Andhra Pradesh Mutually Aided Cooperative Societies Act 1995) లేదా సమాంతర చట్టం) ముసాయిదా మరియు ఏకగ్రీవ ఆమోదంలో వీరు కీలక పాత్రను పోషించారు. ఇతర ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వాలకు సరళీకృత, సమాంతర సహకార చట్టాల అమలు కోసం సంస్థాగత మరియు వ్యక్తిగత సహాయాన్ని వీరు అందించారు.

వీరి ప్రధాన లక్షణం చొరవ. బాధ్యతను ఎవరూ అప్పగించకపోయినా, పరిస్థితి అసాధారణంగా అనిపిస్తే ముందుకు వచ్చి పనిచేయడం వారి సహజ స్వభావం.

వీరి ఆలోచనలో ఒక ముఖ్యమైన అంశం వ్యక్తి ఆధారిత వ్యవస్థ కాదు, విధాన ఆధారిత వ్యవస్థ. సంస్థలు వ్యక్తులపై కాకుండా విధానాలపై ఆధారపడి నడవాలి. వ్యక్తులు తాత్కాలికం, వారు మారిపోవచ్చు. కానీ స్పష్టమైన నియమాలు, ప్రణాళికలు, విధానాలు ఉంటే సంస్థ స్థిరంగా కొనసాగుతుందని వీరు నమ్మేవారు. అందుకే పెద్ద సంస్థలు వ్యవస్థీకృతంగా పనిచేస్తూ విజయవంతంగా నడుస్తాయి .

నిజమైన సేవ నిస్వార్థంగా, హృదయపూర్వకంగా ఉండాలి. సేవ ప్రచారం కోసం కాదు, మార్పు కోసం మాత్రమే.

విద్య, జ్ఞానం ఉన్నా నిరాడంబరత లేకపోతే వ్యక్తిత్వం అసంపూర్ణం అని వీరు ఆచరించి చూపినారు.

స్వచ్ఛంద సంస్థలు కేవలం సహాయం చేయడానికి కాదు, వ్యవస్థీకృతంగా సమస్యలను పరిష్కరించడానికి అని వీరు భావించేవారు. హైదరాబాద్‌లోని సంగం లక్ష్మీబాయి విద్యాపీఠ్‌ను అభివృద్ధి పరచడం ద్వారా బాలికలకు, మహిళలకు విద్యను అందించే శాశ్వతమైన వాతావరణాన్ని వీరు కల్పించారు.

శ్రీ మామిడి రామారెడ్డిగారి జీవితం కేవలం ఒక వ్యక్తి కథ కాదు, ఇది ఒక వ్యవస్థను నిర్మించడం ఎలా అనే దానికి ఒక ఉదాహరణ. వీరు ఒక మార్గదర్శకులు, గురువులు, స్ఫూర్తిప్రదాత. వీరి ఆలోచనలు, విలువలు మనలో కొనసాగుతూ, మనలను ప్రేరేపిస్తూ ఉంటాయి. దురదృష్టవశాత్తు, వీరు 26–10–2025న కన్నుమూశారు. అయితే, వీరి మరణానంతరం, వీరు సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 2026లో ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత ప్రభుత్వం ఇచ్చింది. తేది 23–06–2026న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరిగిన 'పద్మ' అవార్డుల ప్రదానోత్సవంలో శ్రీ మామిడి రామారెడ్డిగారి పేరున ఇచ్చిన పద్మశ్రీ అవార్డును వారి సతీమణి శ్రీమతి శ్యామలగారు తీసుకోవడమైనది.

వీరు నిర్మించిన సంస్థలను, స్వకృషి పొదుపు సహకార సంఘాలను, సమితులను కాపాడుకోవడమే వీరికి మనం ఇచ్చే ఘనమైన నివాళి.

# సహకార వికాస సంస్థ

## హనుమకొండ, తెలంగాణ

## 51వ వార్షిక నివేదిక: 2025-26

### (1 ఏప్రిల్ 2025 నుండి 31 మార్చి 2026)

1975 లో సహకార సంఘాల అభివృద్ధికై పనిచేసేందుకు కొందరు వ్యక్తులు  కలిసి సహకార వికాస సంస్థను (Cooperative Development Foundation (CDF))  ఏర్పాటు చేసారు.  దీనిని సహవికాస అని కూడా వ్యవహరిస్తున్నారు. ఇది ఆంధ్రప్రదేశ్ సంఘాల నమోదు చట్టం 2001 (Andhra Pradesh Societies Registration Act 2001) పరిధిలో నమోదైనది. గ్రామాల సమీకృత అభివృద్ధికి అనగా సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాలు మంచి సాధనాలని సహవికాస నమ్మకం. 12కు మించని ఔత్సాహికులైన కార్యకర్తలు ఈ సహవికాసను నిర్వహిస్తున్నారు.  ఇది ఒక లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థ.

### ఆశయం

1995లో అంతర్జాతీయ సహకార సమితి / సమాఖ్యచే (International Cooperative Alliance (ICA)) రూపొందించబడి, 2001లో ఐక్యరాజ్య సమితి (United Nations Organisation (UNO)) మరియు 2002లో అంతర్జాతీయ కార్మిక సమాఖ్య (International Labour Organisation (ILO)) లచే ధృవీకరించబడిన సహకార సిద్ధాంతాన్ని, సూత్రాలను ఆధారంగా చేసుకొని, బాధ్యతతో, అధికార వికేంద్రీకరణతో, ప్రజాస్వామ్య పద్ధతిలో స్వయం సహాయం, పరస్పర సహాయం ప్రాతిపదికలుగా, స్థానిక వనరులను సమర్థవంతంగా సమీకరిస్తూ, పెంపు చేస్తూ పనిచేసే సంస్థలుగా సహకార సంఘాలు పనిచేయడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే సహవికాస ఆశయం.

### సహవికాస-సహకార చట్టం

సహకార భావన అనేది ఉమ్మడి కుటుంబాలలో, సాంప్రదాయక గ్రామీణ సంస్థలలో ఒక ముఖ్యమైన అంశం. మనదేశంలో బ్రిటీష్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1904 సహకార చట్టం వల్ల సహకార రంగం అధికారికంగా గుర్తించబడినది.

ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో 1964లో ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 (APCS Act 1964) అమలులోకి వచ్చింది. ఆనాటికే భారతదేశంలో బ్రిటిష్ ప్రభుత్వంచే అమలులోకి వచ్చిన చట్టం ఒకటి, మద్రాసు పరగణాలో భాగమైన నిజాం ప్రభుత్వంచే అమలులో ఉన్న చట్టం మరొకటి, మొత్తంగా రెండు సహకార చట్టాలు కొనసాగుతుండేవి. సహకార సంఘాలలో స్వతంత్రత మరియు ప్రజాస్వామ్యాన్ని పెంపొందించే విధంగా చట్టంలో మార్పులు, జవాబుదారీతనాన్ని సూచించే నిబంధనలను చేర్చాలని, ప్రభుత్వాన్ని కోరుతూ వీడని పట్టుదలతో సహవికాస ఉద్యమాన్ని చేపట్టింది. ప్రణాళికా సంఘ నిర్దిష్టమైన కోరిక మేరకు నమూనా సహకార బిల్లును సహవికాస తయారుచేసింది. ఇది బ్రహ్మప్రకాశ్ కమిటీ చర్చించేందుకు ఆధారం అయ్యింది. బ్రహ్మప్రకాశ్ కమిటీ (1991) నివేదిక, రామకృష్ణయ్య కమిటీ (1994) నివేదికల ఆధారంగా 1994లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లే 1995లో ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘాల చట్టం 1995గా  (1995 మ్యాక్స్ చట్టం) అమలులోకి వచ్చింది. దీనినే సరళీకృత లేదా సమాంతర చట్టం అని అంటున్నాము. ఈ చట్టంలో ఉన్న ప్రత్యేకత ఏమిటనగా ఈ చట్టం ప్రపంచంలోనే సహకార రంగంలో అమలు చేయబడిన మొట్టమొదటి సమాంతర చట్టం. ఈ చట్టాన్ని అమలులోకి

తెచ్చినందువల్ల ఈ ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికే చెందుతుంది. సహకార సిద్ధాంతాన్ని అమలులోకి తేగల, నిజమైన సహకార స్ఫూర్తిని అందించగలిగినది ఈ చట్టం. ఈ చట్టాన్ని అమలులోనికి తేవడంలో సహవికాస విశేషమైన కృషిని చేసినది.

ఆంధ్రరాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని సరళీకృత చట్టాన్ని తమ రాష్ట్రంలో కూడా అమలుచేసుకోవాలని అనుకున్న రాష్ట్రాలను సహవికాస ప్రోత్సహించింది. అటువంటి రాష్ట్రాలు ఉపయోగించుకోవడానికి రిఫరెన్షియల్ బిల్ 2001ని సహవికాస తయారుచేసింది.

## సహవికాస–సహకార సంఘాలు

సహకార సూత్రాలకనుగుణంగా సభ్యుల జీవన ప్రమాణాలను ప్రత్యేకించి సామాజిక మరియు ఆర్థిక ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఏర్పడే సంస్థలే సహకార సంఘాలు, ఈ సంఘాలు మాత్రమే సంఘ సభ్యులందరికి సమానావకాశాలను అందించగలవు. గ్రామీణ ప్రాంత మహిళలకు పొదుపు చేసుకోవాలనే కోరిక, స్థోమత ఉన్నది. కనుక గ్రామీణ మహిళలు ముందుకు వచ్చేందుకు పొదుపు సంఘాల, సమితుల ఏర్పాటుకు సహవికాస నాంది పలికింది. ఇందుకై గ్రామీణ ప్రజలు పొదుపులు చేసుకుని, వాటి ద్వారా లబ్ధిని పొందేందుకు, తామే నియంత్రించుకునే మహిళా పొదుపు సంఘాలను మొదటగా 1990లో సహవికాస ఏర్పాటు చేసింది. అదే విధంగా 1992లో పురుషుల పొదుపు సంఘాలను కూడా సహవికాస ఏర్పాటు చేసింది. నేటికి వరంగల్ ప్రాంతంలోని 320 గ్రామాలలో 613 పొదుపు సహకార సంఘాలను సహవికాస ఏర్పాటు చేసింది. వీటిని "స్వకృషి పొదుపు సహకార సంఘాలు"గా పిలుస్తున్నాము.

ఆశయ సాధనకు 2025-26లో సహవికాస చేపట్టిన కార్యక్రమాలు కింది విధంగా ఉన్నాయి:

- తన క్షేత్రపరిధి అయిన తెలంగాణలోని వరంగల్ చుట్టుప్రక్కల గ్రామాలలో మ్యాక్స్ చట్టపరిధిలో స్వకృషి సహకార సంఘాల ఏర్పాటుకు ప్రోత్సాహం.
- స్వకృషి సహకార సంఘాలను అధ్యయనం చేయుటకు వచ్చే, తన క్షేత్ర పరిధికాని జిల్లాలలోని, రాష్ట్రాలలోని స్థానిక స్వచ్ఛంద సంస్థలకు, ప్రతినిధులకు శిక్షణ.

పై కార్యక్రమాల నిర్వహణకు సహవికాసలోని వివిధ విభాగాలు చేపట్టిన కార్యక్రమాలను, సహవికాసతో సంబంధం ఉన్న స్వకృషి సహకార సంఘాల ప్రగతిని ఈ నివేదికలో క్లుప్తంగా పొందుపరచడమైనది.

# 1. పొదుపు సంఘాలు

వరంగల్, హనుమకొండ, కరీంనగర్, జనగామ, సిద్ధిపేట జిల్లాలలోని గ్రామీణ ప్రాంతాలలోని మహిళలు, పురుషులు సహవికాసలోని పొదుపు విభాగ సహకారంతో పొదుపు సంఘాలను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సంఘాలకు తగిన సలహా సూచనలను, శిక్షణలను ఈ విభాగం అందిస్తున్నది. పొదుపు సంఘాల ముఖ్య ఉద్దేశాలు కింది విధంగా ఉన్నాయి:

- గ్రామీణ ప్రాంతాలలో ఒక క్రమ పద్ధతిలో నియమిత పొదుపు చేసుకునే అవకాశం.
- ఆర్థిక అవసరాలకు నియమిత పొదుపుల ఆధారంగా అప్పులు పొందే అవకాశం.
- నెలలో కనీసం ఒక రోజు సంపాదనను పొదుపు చేయడం వలన వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా జీవితాన్ని స్వతంత్రంగా గడపగలిగే అవకాశం.

## 1.1. మహిళా పొదుపు సంఘాలు

మహిళా పొదుపు సంఘాల, సమితుల ఆర్థిక సంవత్సరం 1 ఏప్రిల్‌న ప్రారంభమై 31 మార్చికి ముగియును. 31 మార్చి 2026 నాటికి 363 మహిళా పొదుపు సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలలో 1,58,135 మహిళా సభ్యులు ఉన్నారు. ఈ సంఘాలు 33 మహిళా సమితులను ఏర్పాటు చేసుకొని తమ సభ్యులకు సేవలనందిస్తున్నాయి.

### సమితుల సాధారణ మహాసభలు

సమితిలోని సభ్యసంఘాల పాలకవర్గ సభ్యులందరూ సమితి మహాసభ. ఉపవిధులను అనుసరించి సమితులు ఫిబ్రవరి 28/29లోపు సాధారణ మహాసభలను జరుపుకోవాలి. కొన్ని అసాధారణ పరిస్థితుల వలన సమితులు సాధారణ మహాసభలను నిర్వహించుకోలేదు.

### సంఘాల వార్షిక మహాసభలు

31 మార్చి 2026నాటికి 33 సమితులలో 363 సంఘాలు కలవు. ఉపవిధులననుసరించి సంఘాలు 30 జూన్‌లోపు వార్షిక మహాసభలను జరుపుకోవాలి. రూపొందించుకున్న ఉపవిధులను అనుసరించి 360 సంఘాలు వార్షిక మహాసభలను నిర్వహించుకున్నాయి. 3 సంఘాలు వార్షిక మహాసభలను నిర్వహించుకోలేకపోయినాయి. అందుకుగల కారణాలు కింది విధంగా ఉన్నాయి:

1. మహిళా పొదుపు సంఘాలలో లావాదేవీలు జరగకపోవడం
2. మహిళా పొదుపు సంఘాల పాలకవర్గాలు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం
3. మహిళా పొదుపు సంఘ గణకులు సకాలంలో ముగింపు లెక్కల పట్టికలను తయారు చేయకపోవడం

68 మహిళా సంఘాల వార్షిక మహాసభలలో సహవికాస ప్రతినిధులు పాల్గొన్నారు. సంఘాల, సమితుల పాలకవర్గం సమర్పించిన వార్షిక నివేదికలలో గమనించవలసిన అంశాలను సహవికాస ప్రతినిధులు సభ్యుల దృష్టికి తీసుకుని రావడం జరిగింది. స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతుల గురించి, భీమా పథకాల స్వయంపోషకత్వం గురించి సభ్యులకు వివరించడమైనది.

## సమితుల వార్షిక మహాసభలు

31 మార్చి 2026 నాటికి 33 సమితులకు గాను 33 సమితులు వార్షిక మహాసభలను నిర్వహించుకున్నాయి. ఈ మహాసభలలో సహవికాస ప్రతినిధులు పాల్గొన్నారు. సమితి మహాసభలలో మహాసభ అనంతరం సమితి పాలకవర్గాలు సమితి అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటాయి. 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 6 మహిళా పొదుపు సమితులు అధ్యక్షుల పదవికి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి. 1 మహిళా సమితి ఉపాధ్యక్షుల పదవికి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నది.

## సంఘాలలో ఎన్నికలు

ఉపవిధులను అనుసరించి రొటేషన్ పద్ధతిలో ఖాళీ అయ్యే 4 పాలకవర్గ స్థానాలకు 4 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 14 మహిళా పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి. అదే విధంగా సంఘాల అధ్యక్షుల పదవికి 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 30 మహిళా పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి. సంఘ ఉపాధ్యక్ష పదవికి 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 9 మహిళా పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి.

మహిళా పొదుపు సంఘాలలో జరిగే ఎన్నికలకు సమితి ప్రతినిధులు ఎన్నికల అధికారులుగా, మహిళా పొదుపు సమితులలో జరిగే ఎన్నికలకు సహవికాస ప్రతినిధులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూసారు.

**మహిళా పొదుపు సంఘాలలో సభ్యులు అప్పుపై చెల్లించిన వడ్డీ, సంఘాలు సభ్యులకు ఇచ్చిన బోనస్ వివరాలు:**

సంఘాల ప్రారంభం నుండి సభ్యులు అప్పుపై చెల్లించే వడ్డీ రేట్లను మహిళా పొదుపు సంఘాలు తగ్గించుకున్నాయి. సంఘ సొంత నిధుల ఆధారంగా ఈ తగ్గింపు జరుగుతున్నది. అలాగే మహిళా పొదుపు సంఘాలలో సభ్యులకు ఇస్తున్న బోనస్ ప్రతీ సంవత్సరం మారుతూ వస్తున్నది.

**ఎన్ని మహిళా పొదుపు సంఘాలలో ఏ వడ్డీ రేటు అమలులో ఉన్నది, ఎన్ని సంఘాలలో ఏ బోనస్ శాతాన్ని మహిళా పొదుపు సంఘాల సభ్యులకు ఇచ్చినవో ఆ వివరాలు కింది విధంగా ఉన్నాయి:**

| అప్పుపై వడ్డీ శాతం | 2024-25 | | | | | | | 2025-26 | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సంఘాలు | సభ్యులు | బోనస్ శాతం | | | | | సంఘాలు | సభ్యులు | బోనస్ శాతం | | | | |
| | | | 0 | 1-5 | 6-8 | 9-11 | 12 | | | 0 | 1-5 | 6-8 | 9-11 | 12 |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* | *11* | *12* | *13* | *14* | *15* |
| 18% | 8 | 1,896 | 4 | 1 | 3 | 0 | 0 | 10 | 2,357 | 4 | 1 | 4 | 1 | 0 |
| 12% | 216 | 89,751 | 32 | 97 | 81 | 4 | 2 | 217 | 86,236 | 32 | 128 | 53 | 3 | 1 |
| 9% | 120 | 64,642 | 3 | 73 | 38 | 6 | 0 | 136 | 69,542 | 5 | 108 | 23 | 0 | 0 |
| మొత్తం | **344** | **1,56,289** | **39** | **171** | **122** | **10** | **2** | **363** | **1,58,135** | **41** | **237** | **80** | **4** | **1** |

- 2024-25లో  2% మహిళా పొదుపు సంఘాలు, సభ్యులు తీసుకున్న అప్పుపై 18% వడ్డీని వసూలు చేయగా, 2025-26లో ఇవి 3%కి పెరిగాయి
- 2024-25లో 63% మహిళా పొదుపు సంఘాలు, సభ్యులు తీసుకున్న అప్పుపై 12% వడ్డీని వసూలు చేయగా, 2025-26లో ఇవి 60%కి తగ్గాయి.
- 2024-25లో 35% మహిళా పొదుపు సంఘాలు, సభ్యులు తీసుకున్న అప్పుపై 9% వడ్డీని వసూలు చేయగా, 2025-26లో ఇవి 37%కి  పెరిగాయి.

**మహిళా పొదుపు సమితులు సభ్యసంఘాలకు ఇచ్చే నియమిత పొదుపులపై వడ్డీ వివరాలు:**

| అప్పుపై వడ్డీ శాతం | 2024-25 | | | | | | 2025-26 | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | మొత్తం సమితులు | నియమిత పొదుపులపై వడ్డీ ఇచ్చిన సమితులు | వడ్డీ శాతం | | | | మొత్తం సమితులు | నియమిత పొదుపులపై వడ్డీ ఇచ్చిన సమితులు | వడ్డీ శాతం | | | |
| | | | 2-3 | 4-6 | 7-9 | 10-12 | | | 2-3 | 4-6 | 7-9 | 10-12 |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* | *11* | *12* | *13* |
| 11% | 31 | 31 | 13 | 6 | 10 | 2 | 33 | 33 | 14 | 8 | 8 | 3 |

- 2024-25లో 31 మహిళా పొదుపు సమితులకు గాను 31 సమితులు తమ సభ్య సంఘాలకు నియమిత పొదుపులపై వడ్డీ చెల్లించినాయి.
- 2025-26లో 33 మహిళా పొదుపు సమితులకు గాను 33 సమితులు తమ సభ్య సంఘాలకు నియమిత పొదుపులపై వడ్డీ చెల్లించినాయి.

## కంప్యూటరీకరణ

31 మార్చి 2026 నాటికి 33 మహిళా పొదుపు సమితులు లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి.  ఈ సమితులలో 363 మహిళా పొదుపు సంఘాలున్నాయి. వీటిలో 357 మహిళా పొదుపు సంఘాలు తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. 348 మహిళా పొదుపు సంఘాలు కంప్యూటర్లను కొనుగోలు చేసి తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. 9 మహిళా పొదుపు సంఘాలు సమితి కంప్యూటర్ ద్వారా తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. మిగిలిన  6 మహిళా పొదుపు సంఘాలు తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకోలేదు.

కంప్యూటరీకరణ జరిగిన సమితుల, సంఘాల లెక్కల పారదర్శకత కోసం 33 మహిళా పొదుపు సమితులలో కంప్యూటర్ జమ రశీదులను జారీ చేయడం జరుగుతున్నది. ఈ సమితుల పరిధిలోని 348 మహిళా పొదుపు సంఘాలు వారి సభ్యులతో లావాదేవీలను జరిపిన వెంటనే, ఎప్పటికప్పుడు కంప్యూటర్ జమ రశీదులను జారీ చేయడం జరుగుతున్నది. ఈ కంప్యూటర్ జమరశీదు జారీ వలన సభ్యులకు వారి పేరున నాటి వరకు ఉన్న పొదుపు, అప్పు నిల్వల మొత్తాలు జమరశీదులో చూపబడుతున్నాయి. అంతేకాకుండా ఈ జమరశీదుల జారీ వలన బినామీ అప్పులను కూడా నియంత్రించే అవకాశం ఏర్పడుతున్నది.

### నూతన సాఫ్ట్‌వేర్

31 మార్చి 2026 నాటికి 357 మహిళా పొదుపు సంఘాలు నూతన సాఫ్ట్‌వేర్ సేవలను వినియోగించుకుంటున్నాయి.

సంఘాలు, సమితులు లెక్కలను కంప్యూటరీకరణ చేసుకోవడం ద్వారా సంఘ లెక్కలలో ఖచ్చితత్వాన్ని సాధించగలిగినాయి. అలాగే సకాలంలో వార్షిక లెక్కలను, నివేదికలను తయారు చేసుకోగలుగుతున్నాయి. తద్వారా సంఘ ప్రగతిని విశ్లేషించి సంఘాలను మరింత మెరుగ్గా నడిపించుటకై ప్రణాళికలను రూపొందించుకోగలుగుతున్నాయి.

## 1.2. పురుషుల పొదుపు సంఘాలు

పురుషుల పొదుపు సంఘాల, సమితుల ఆర్థిక సంవత్సరం 1 ఏప్రిల్‌న ప్రారంభమై 31 మార్చికి ముగియును. 31 మార్చి 2026 నాటికి 250 పురుషుల పొదుపు సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాలలో 1,15,534 పురుషులు సభ్యులుగా ఉన్నారు. ఈ సంఘాలు 25 పురుషుల సమితులను ఏర్పాటు చేసుకొని తమ సభ్యులకు సేవలనందిస్తున్నాయి.

### సమితుల సాధారణ మహాసభలు

సమితిలోని సభ్యసంఘాల పాలకవర్గ సభ్యులందరూ సమితి మహాసభ. ఉపవిధులను అనుసరించి సమితులు ఫిబ్రవరి 28/29లోపు సాధారణ మహాసభలను జరుపుకోవాలి. కొన్ని అసాధారణ పరిస్థితుల వలన సమితులు సాధారణ మహాసభలను నిర్వహించుకోలేదు.

### సంఘాల వార్షిక మహాసభలు

31 మార్చి 2026నాటికి 25 సమితులలో 250 సంఘాలు కలవు. ఉపవిధులననుసరించి సంఘాలు 30 జూన్‌లోపు వార్షిక మహాసభలను జరుపుకోవాలి. రూపొందించుకున్న ఉపవిధులను అనుసరించి 249 సంఘాలు వార్షిక మహాసభలను నిర్వహించుకున్నాయి. 1 సంఘం వార్షిక మహాసభను నిర్వహించుకోలేకపోయింది. అందుకుగల కారణాలు కింది విధంగా ఉన్నాయి:

1. పురుషుల పొదుపు సంఘంలో లావాదేవీలు జరగకపోవడం.
2. పురుషుల పొదుపు సంఘ పాలకవర్గం తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం.
3. పురుషుల పొదుపు సంఘ గణకులు సకాలంలో ముగింపు లెక్కల పట్టికలను తయారు చేయకపోవడం.

45 పురుషుల సంఘాల వార్షిక మహాసభలలో సహవికాస ప్రతినిధులు పాల్గొన్నారు. సంఘాల, సమితుల పాలకవర్గం సమర్పించిన వార్షిక నివేదికలలో గమనించవలసిన అంశాలను సహవికాస ప్రతినిధులు సభ్యుల దృష్టికి తీసుకుని రావడం జరిగింది. స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతుల గురించి, భీమా పథకాల స్వయంపోషకత్వం గురించి సభ్యులకు వివరించడమైనది.

### సమితుల వార్షిక మహాసభలు

31 మార్చి 2026 నాటికి 25 సమితులకు గాను 25 సమితులు వార్షిక మహాసభలను నిర్వహించుకున్నాయి. ఈ మహాసభలలో సహవికాస ప్రతినిధులు పాల్గొన్నారు. సమితి మహాసభలలో మహాసభ అనంతరం సమితి పాలకవర్గాలు సమితి అధ్యక్షులను, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటాయి. 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 6 పురుషుల పొదుపు సమితులు అధ్యక్షుల పదవికి

రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి. 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 2 పురుషుల పొదుపు సమితులు ఉపాధ్యక్షుల పదవికి రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి.

## సంఘాలలో ఎన్నికలు

ఉపవిధులను అనుసరించి రొటేషన్ పద్ధతిలో ఖాళీ అయ్యే 4 పాలకవర్గ స్థానాలకు 4 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 34 పురుషుల పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి. అదే విధంగా సంఘాల అధ్యక్షుల పదవికి 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 59 పురుషుల పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి. సంఘ ఉపాధ్యక్ష పదవికి 1 కంటే ఎక్కువ నామినేషన్‌లు వచ్చిన 24 పురుషుల పొదుపు సంఘాలు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలను నిర్వహించుకున్నాయి.

పురుషుల పొదుపు సంఘాలలో జరిగే ఎన్నికలకు సమితి ప్రతినిధులు ఎన్నికల అధికారులుగా, పురుషుల పొదుపు సమితులలో జరిగే ఎన్నికలకు సహవికాస ప్రతినిధులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగేలా చూసారు.

## పురుషుల పొదుపు సంఘాలలో సభ్యులు అప్పుపై చెల్లించిన వడ్డీ, సంఘాలు సభ్యులకు ఇచ్చిన బోనస్ వివరాలు:

సంఘాల ప్రారంభం నుండి సభ్యులు అప్పుపై చెల్లించే వడ్డీ రేట్లను పురుషుల పొదుపు సంఘాలు తగ్గించుకున్నాయి. సంఘ సొంత నిధుల ఆధారంగా ఈ తగ్గింపు జరుగుతున్నది. అలాగే పురుషుల పొదుపు సంఘాలలో సభ్యులకు ఇస్తున్న బోనస్ ప్రతీ సంవత్సరం మారుతూ వస్తున్నది.

**ఎన్ని పురుషుల పొదుపు సంఘాలలో ఏ వడ్డీ రేటు అమలులో ఉన్నది, ఎన్ని సంఘాలలో ఏ బోనస్ శాతాన్ని పురుషుల పొదుపు సంఘాల సభ్యులకు ఇచ్చినవో ఆ వివరాలు కింది విధంగా ఉన్నాయి:**

| అప్పుపై వడ్డీ శాతం | 2024-25 | | | | | | | 2025-26 | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సంఘాలు | సభ్యులు | బోనస్ శాతం | | | | | సంఘాలు | సభ్యులు | బోనస్ శాతం | | | | |
| | | | 0 | 1-5 | 6-8 | 9-11 | 12-14 | | | 0 | 1-5 | 6-8 | 9-11 | 12-14 |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* | *11* | *12* | *13* | *14* | *15* |
| 18% | 10 | 2,889 | 0 | 7 | 2 | 1 | 0 | 8 | 2,571 | 2 | 4 | 2 | 0 | 0 |
| 12% | 156 | 69,676 | 9 | 76 | 63 | 8 | 0 | 146 | 62,193 | 17 | 77 | 49 | 3 | 0 |
| 9% | 75 | 40,885 | 0 | 41 | 34 | 0 | 0 | 96 | 50,770 | 0 | 67 | 25 | 4 | 0 |
| మొత్తం | **241** | **1,13,450** | **9** | **124** | **99** | **9** | **0** | **250** | **1,15,534** | **19** | **148** | **76** | **7** | **0** |

- 2024-25లో 4% పురుషుల పొదుపు సంఘాలు, సభ్యులు తీసుకున్న అప్పుపై 18% వడ్డీని వసూలు చేయగా, 2025-26లో ఇవి 3%కి తగ్గాయి.
- 2024-25లో 65% పురుషుల పొదుపు సంఘాలు, సభ్యులు తీసుకున్న అప్పుపై 12% వడ్డీని వసూలు చేయగా, 2025-26లో ఇవి 58%కి తగ్గాయి.
- 2024-25లో 31% పురుషుల పొదుపు సంఘాలు, సభ్యులు తీసుకున్న అప్పుపై 9% వడ్డీని వసూలు చేయగా, 2025-26లో ఇవి 38%కి పెరిగాయి.

### పురుషుల పొదుపు సమితులు సభ్యసంఘాలకు ఇచ్చే నియమిత పొదుపులపై వడ్డీ వివరాలు:

| అప్పుపై వడ్డీ శాతం | మొత్తం సమితులు | 2024-25 | | | | | | మొత్తం సమితులు | 2025-26 | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | నియమిత పొదుపులపై వడ్డీ ఇచ్చిన సమితులు | వడ్డీ శాతం | | | | | | నియమిత పొదుపులపై వడ్డీ ఇచ్చిన సమితులు | వడ్డీ శాతం | | | |
| | | | 2-3 | 4-6 | 7-9 | 10-12 | | | 2-3 | 4-6 | 7-9 | 10-12 |
| *1* | *2* | *3* | *4* | *5* | *6* | *7* | *8* | *9* | *10* | *11* | *12* | *13* |
| 11% | 23 | 23 | 22 | 1 | 0 | 0 | 25 | 25 | 21 | 2 | 1 | 1 |

- 2024-25లో 23 పురుషుల పొదుపు సమితులకు గాను 23 సమితులు తమ సభ్య సంఘాలకు నియమిత పొదుపులపై వడ్డీ చెల్లించినాయి.
- 2025-26లో 25 పురుషుల పొదుపు సమితులకు గాను 25 సమితులు తమ సభ్య సంఘాలకు నియమిత పొదుపులపై వడ్డీ చెల్లించినాయి.

### కంప్యూటరీకరణ

31 మార్చి 2026 నాటికి 25 పురుషుల పొదుపు సమితులు లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. ఈ సమితులలో 250 పురుషుల పొదుపు సంఘాలున్నాయి. వీటిలో 250 పురుషుల పొదుపు సంఘాలు తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. 244 పురుషుల పొదుపు సంఘాలు కంప్యూటర్లను కొనుగోలు చేసి తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. 5 పురుషుల పొదుపు సంఘాలు సమితి కంప్యూటర్ ద్వారా తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకున్నాయి. మిగిలిన 1 పురుషుల పొదుపు సంఘం తమ లెక్కలను కంప్యూటరీకరణ చేసుకోలేదు.

కంప్యూటరీకరణ జరిగిన సమితుల, సంఘాల లెక్కల పారదర్శకత కోసం 25 పురుషుల పొదుపు సమితులలో కంప్యూటర్ జమ రశీదులను జారీ చేయడం జరుగుతున్నది. ఈ సమితుల పరిధిలోని 244 పురుషుల పొదుపు సంఘాలు వారి సభ్యులతో లావాదేవీలను జరిపిన వెంటనే, ఎప్పటికప్పుడు కంప్యూటర్ జమ రశీదులను జారీ చేయడం జరుగుతున్నది. ఈ కంప్యూటర్ జమరశీదు జారీ వలన సభ్యులకు వారి పేరున నాటి వరకు ఉన్న పొదుపు, అప్పు నిల్వల మొత్తాలు జమరశీదులో చూపబడుతున్నాయి. అంతేకాకుండా ఈ జమరశీదుల జారీ వలన బినామీ అప్పులను కూడా నియంత్రించే అవకాశం ఏర్పడుతున్నది.

### నూతన సాఫ్ట్‌వేర్

31 మార్చి 2026 నాటికి 249 పురుషుల పొదుపు సంఘాలు నూతన సాఫ్ట్‌వేర్ సేవలను వినియోగించుకుంటున్నాయి.

సంఘాలు, సమితులు లెక్కలను కంప్యూటరీకరణ చేసుకోవడం ద్వారా సంఘ లెక్కలలో ఖచ్చితత్వాన్ని సాధించగలిగినాయి. అలాగే సకాలంలో వార్షిక లెక్కలను, నివేదికలను తయారు చేసుకోగలుగుతున్నాయి. తద్వారా సంఘ ప్రగతిని విశ్లేషించి సంఘాలను మరింత మెరుగ్గా నడిపించుటకై ప్రణాళికలను రూపొందించుకోగలుగుతున్నాయి.

**భీమా పథకాలు**

స్వకృషి పొదుపు సంఘాలలో సభ్యుల నిధులు రోజురోజుకు పెరుగుతున్నందున అప్పు అర్హత కూడా పెరుగుతున్నది. అప్పు తీసుకున్న సభ్యులు సంఘానికి అప్పును తిరిగి చెల్లించకముందే మరణించిన సందర్భంలో అప్పుభారం కుటుంబ సభ్యులపై, జమానతుదారులపై పడకుండా, సంఘానికి రానిబాకీలు ఏర్పడకుండా ఉండుటకు అభయనిధి, సామూహిక నిధి పథకాలను సమితులు నిర్వహిస్తున్నాయి. సభ్యులు మరణించినపుడు వారి అప్పును తీర్చుటకు ఈ రెండు భీమా పథకాలు ఉపయోగపడుతున్నాయి.

**శిక్షణలు**

సంఘాలలో ఎదురౌతున్న సమస్యలను పరిష్కరించేందుకు ఏ పద్ధతులనైతే రూపొందించుకుంటున్నామో వాటినే స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతులు అంటున్నాము. ఈ పద్ధతులపై అవగాహన పెరిగేందుకు శిక్షణలు ఉపయోగపడతాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని పొదుపు సంఘాల, సమితుల ప్రతినిధులకు సహవికాస శిక్షణలను ఇస్తున్నది. సంఘాల లెక్కల నిర్వహణ, సంఘ ఉపవిధులు, సంఘ లెక్కల ఆడిట్, సంఘ లెక్కల కంప్యూటరీకరణ మొదలగు అంశాలపై స్వకృషి సంఘాల, సమితుల ప్రతినిధులకు సహవికాస శిక్షణలను ఇచ్చింది. ఈ సంవత్సరంలో 5 శిక్షణా కార్యక్రమాలను 5 రోజులలో సంఘాల, సమితుల 129 ప్రతినిధులకు శిక్షణాకేంద్రంలో నిర్వహించింది. 65 శిక్షణా కార్యక్రమాలను 65 రోజులలో సంఘాల, సమితుల 1,626 ప్రతినిధులకు క్షేత్రపరిధిలో నిర్వహించింది. ఈ శిక్షణల వలన స్వకృషి పొదుపు ఉద్యమ పద్ధతుల అమలుపై అవగాహన పెరిగి సంఘాల నిర్వహణ సులభమవుతున్నదని శిక్షణలలో పాల్గొన్న ప్రతినిధులు అభిప్రాయపడినారు.

## 2. శిక్షణా కార్యక్రమాలు

సహవికాస క్షేత్రపరిధిలోని సహకార సంఘాల ప్రతినిధులకు, దేశంలోని ఇతర ప్రాంతాల (సహవికాస క్షేత్రపరిధి కాని) నుండి స్వకృషి సహకార సంఘాలను సందర్శించుటకు, అధ్యయనం చేయుటకు వచ్చిన వారికి సహవికాస శిక్షణా కేంద్రంలో శిక్షణలను నిర్వహించడం జరుగుతున్నది. 2025-26లో జరిగిన శిక్షణా కార్యక్రమాలు, కార్యశాలలు, అధ్యయన పర్యటనల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| క్ర సం | విభాగం | హాజరైన ప్రతినిధులు | కార్యక్రమాలు |
|---|---|---|---|
| 1. | పొదుపు సంఘాలు | 2,162 | 13 |
| 2. | పరిపాలన మరియు లెక్కలు | 505 | 16 |

శిక్షణా కేంద్రంలో కార్యక్రమాలను నిర్వహించుకునేవారికి అనుకూలంగా ఉండేందుకు ఆధునిక శిక్షణా పరికరాలను ఏర్పాటు చేయడమైనది. 2025-26లో శిక్షణా కేంద్రంలో సగటున నెలలో 2 రోజులు, 2 కార్యక్రమాలలో 92 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## 3. పరిపాలన వ్యవహారాలు

2025-26లో సహవికాస కార్యవర్గం 4 సార్లు సమావేశమై సహవికాస కార్యక్రమాలలో, విధాన నిర్ణయాలలో తన సలహాలు, సూచనలు చేస్తూ, తగు నిర్ణయాలు తీసుకున్నది. అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి, మేనేజర్ ప్రతీనెల వికాసాధికారులు, వికాస సహాయకులతో సమావేశమై వివిధ విభాగాలలో జరుగుతున్న కార్యక్రమాలు, ఎదుర్కొంటున్న సవాళ్ళను సమీక్షించి వాటి పరిష్కారానికి తీసుకుంటున్న, తీసుకోవల్సిన చర్యలను చర్చించి తగిన సలహాలు, సూచనలను ఇచ్చి సహవికాస కార్యక్రమాలు సక్రమంగా, త్వరితంగా జరుగుటకు సహకరిస్తున్నారు.

సహవికాస 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను  నిర్వహించింది. ఈ వేడుకలలో సహవికాస మాజీ ధర్మకర్తలు, సహవికాస క్షేత్రపరిధిలోని స్వకృషి పొదుపు సమితుల అధ్యక్షులు, గణకులు, మాజీ, ప్రస్తుత సహకారులు, శ్రీ మామిడి రామారెడ్డిగారు,  వారి కుటుంబ సభ్యులు, ఇతర సంస్థల ప్రతినిధులు మరియు సహవికాస మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.  ఈ వేడుకలలో సహవికాస ఆవిర్భావం, స్వకృషి పొదుపు సహకార ఉద్యమ నిర్మాణం, సాధించిన ప్రగతి విశేషాలతో కూడిన డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను విడుదల చేయడమైనది.

సహవికాస క్షేత్రపరిధిలోని స్వకృషి పొదుపు సంఘాల, సమితుల అధ్యక్షులు, గణకులందరితో "స్వకృషి సహకారుల వార్షిక సదస్సు"లను సహవికాస నిర్వహించింది. ఈ సదస్సులలో సహకారులు సంఘాల నిర్వహణలో తమ అనుభవాలను వ్యక్తపరిచినారు.

## 4. ఆర్థిక వ్యవహారాలు

2025-26లో సహవికాస మొత్తం ఖర్చును తన సొంత ఆదాయం నుండి వెచ్చించుట జరిగింది. ఈ సంవత్సరములో సహవికాస తన కార్యక్రమాల కొరకు చేసిన మొత్తం ఖర్చులు రూ 150 లక్షలు. ఈ సంవత్సరంలో సహవికాస ఆదాయం రూ 176 లక్షలు. ఈ ఆర్థిక సంవత్సరములో వచ్చిన వ్యయంపై ఆదాయం మిగులు రూ 26 లక్షలు కలవు.

లెక్కలలోని దోషాలను ఎప్పటికప్పుడు తెలుసుకొనుటకు మరియు లెక్కల పారదర్శకతను సాధించుట కొరకు సహవికాస ధర్మకర్తల మండలి పర్యవేక్షణలో సహవికాస లెక్కల నెలవారీ అంతర్గత తనిఖీ ఎప్పటికప్పుడు జరుగుచున్నది. రాజు కొయ్యల అండ్ అసోసియేట్స్, చార్టర్డ్ అకౌంటెంట్స్, వరంగల్ వారిచే 2025-26 సంవత్సరపు లెక్కలు ఆడిట్ చేయబడినవి.

## సహకార వికాస సంస్థ, హనుమకొండ

## సంక్షిప్త ఆస్తి, బాధ్యతల పట్టిక 31.03.2026

| 31-03-2025 | బాధ్యతలు | 31-03-2026 | 31-03-2025 | ఆస్తులు | 31-03-2026 |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 10,18,02,080 | 1. మూలధన నిధి | 10,45,21,560 | 2,17,81,863 | 1. స్థిరాస్తులు | 2,17,76,363 |
| 8,96,75,036 | 2. సామూహిక నిధి పథకం | 8,81,55,793 | 19,08,04,997 | 2. బ్యాంకులలో నిర్ణీత నిక్షేపాలు | 19,24,92,646 |
| 3,69,752 | 3. ఉద్యోగుల లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ నిధి | 4,13,193 | 99,37,192 | 3. రావలసినవి | 1,25,20,542 |
| | | | 30,828 | 4. సెక్యూరిటీ డిపాజిట్స్ | 30,828 |
| 16,49,426 | 4. ఉద్యోగుల గ్రాట్యుటీ నిధి | 18,17,075 | - | 5. నగదు | 364 |
| 1,27,48,037 | 5. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి నిధి | 1,20,50,142 | 82,80,006 | 6. బ్యాంకు నిల్వ | 48,69,260 |
| 47,50,000 | 6. కార్పస్ నిధి | 47,50,000 | | | |
| 1,90,00,532 | 7. తరుగుదల నిధి | 1,93,19,339 | | | |
| 8,40,023 | 8. చెల్లించవలసినవి | 6,62,901 | | | |
| **23,08,34,886** | **మొత్తం** | **23,16,90,003** | **23,08,34,886** | **మొత్తం** | **23,16,90,003** |

## సంక్షిప్త ఆదాయ, వ్యయాల పట్టిక 31.03.2026 (01-04-2025 నుండి 31-03-2026)

| 2024-25 | వ్యయం | 2025-26 | 2024-25 | ఆదాయం | 2025-26 |
|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1,19,63,402 | 1. కార్యక్రమాలు | 1,29,07,529 | 22,300 | 1. సంప్రదింపుల రుసుం | 92,919 |
| 23,60,087 | 2. పరిపాలన | 17,76,814 | 1,00,93,528 | 2. బ్యాంకుల నుండి వడ్డీ | 1,14,53,858 |
| 3,78,097 | 3. తరుగుదల | 3,18,807 | 5,000 | 3. విరాళాలు | - |
| 13,33,128 | 4. వ్యయంపై ఆదాయం మిగులు | 26,15,079 | 59,13,886 | 4. ఇతర ఆదాయం | 60,71,452 |
| **1,60,34,714** | **మొత్తం** | **1,76,18,229** | **1,60,34,714** | **మొత్తం** | **1,76,18,229** |

**గమనిక:** అన్ని వివరములు కలిగియుండి, ఆడిట్ చేయబడిన (1) జమా, ఖర్చుల (2) ఆదాయ, వ్యయాల (3) ఆస్తి, బాధ్యతల పట్టికల నుండి పై రెండు సంక్షిప్త పట్టికలు తయారు చేయబడినవి. చదువరులు ఎవ్వరు కోరిన, అన్ని వివరములు కలిగియున్న పట్టికలు వెంటనే అందజేయబడును.

# సిబ్బంది

## (31 మార్చి 2026 నాటికి)

**పొదుపు సంఘాల విభాగం**

1. **కె లక్ష్మణ్**, మేనేజర్
2. **జి రాజశ్రీ**, వికాస అధికారి
3. **సిహెచ్ సుమలత**, వికాస అధికారి
4. **సిహెచ్ రవీందర్**, వికాస అధికారి
5. **పి నవీన్**, వికాస అధికారి
6. **పి కవిత**, వికాస అధికారి
7. **యస్ విజయ్‌కుమార్**, కంప్యూటర్ అధికారి
8. **జి స్వప్న**, డెస్క్ అధికారి
9. **డి ఈశ్వర్**, వికాస సహాయకులు
10. **యం మంజుల**, వికాస సహాయకులు
11. **యు భాస్కర్**, వికాస సహాయకులు
12. **ఎ జ్యోతి**, వికాస సహాయకులు
13. **యల్ స్రవంతి**, వికాస సహాయకులు
14. **బి సాయికృష్ణ**, వికాస సహాయకులు
15. **జి రేణుక**, వికాస సహాయకులు
16. **సిహెచ్ శ్రీనివాస్**, కంప్యూటర్ సహాయకులు
17. **డి తిరుపతి**, కంప్యూటర్ సహాయకులు
18. **కె శ్రీధర్**, కంప్యూటర్ సహాయకులు

**పరిపాలన మరియు విత్తపాలన విభాగం**

19. **బి సుమలత**, లెక్కల అధికారి
20. **కె రాజశ్రీ**, పరిపాలన అధికారి
21. **పి శోభారాణి**, కార్యాలయ సహాయకులు
22. **ఐ మురళి**, కార్యాలయ డ్రైవర్
23. **టి స్వరూప**, కార్యాలయ సహాయకులు
24. **యం లలిత**, కార్యాలయ సహాయకులు

## సహకార సూత్రములపై వివరణ

**నిర్వచనము:**

కొందరు వ్యక్తులు తమ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అవసరాలను పూర్తి చేసుకొనుటకు స్వచ్ఛందముగా ఏర్పాటు చేసుకున్న స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ సహకార సంఘం. సంఘ అభివృద్ధి కొరకై, వ్యక్తుల సంయుక్త యాజమాన్యంలో, ప్రజాస్వామ్య పద్ధతిలో సంఘం నిర్వహించబడుతుంది.

**విలువలు:**

స్వయం సహాయం, స్వబాధ్యత, ప్రజాస్వామ్యం, సమానత్వం/ధర్మం, సంఘీభావం/ఏకత్వం అనే విలువలు సహకార రంగానికి ఆధారం/పునాదులు. సంస్థ వ్యవస్థాపకులు వ్యవహరించే పద్ధతిలోనే క్రింద పేర్కొన్న నైతిక విలువలను సంఘ సభ్యులు నమ్ముతారు. అవి నిజాయితీ, బాహటత (ఓపెన్‌నెస్/అందరికీ తెలిసి ఉండే రీతిలో వ్యవహరించుట), సామాజిక బాధ్యత, ఇతరులకై తాపత్రయపడుట.

**సూత్రములు:**

సహకార సంఘాలు తాము నమ్ముతున్న విలువలను ఆచరణలో పెట్టడానికి మార్గదర్శకాలు సహకార సూత్రములు.

**1వ సూత్రము: స్వచ్ఛంద మరియు సార్వజనీన సభ్యత్వం:**

సహకార సంఘాలు స్వచ్ఛంద సంస్థలు. సంఘ సేవలను వినియోగించుకొనగలిగి, సభ్యత్వ బాధ్యతలను స్వీకరించిన అందరికి వీటిలో సభ్యత్వానికి వీలవుతుంది. ఇందులో సభ్యత్వం లింగ, సామాజిక, జాతి, రాజకీయ లేదా మతపరమైన తేడాలకు అతీతం.

**2వ సూత్రము: ప్రజాస్వామికమైన సభ్యత్వ నియంత్రణ:**

సహకార సంఘాలు ప్రజాస్వామ్య సంస్థలు. విధానాలు రూపొందించుకొనడం, నిర్ణయాలు చేయడంలో చురుకుగా పాల్గొనే తమ సభ్యులచేత ఇవి నియంత్రించబడుతాయి. ఎన్నికైన స్త్రీ, పురుష ప్రతినిధులు సభ్యులకు జవాబుదారీగా ఉంటారు. ప్రాథమిక సహకార సంఘంలో సభ్యులందరు సమాన ఓటు హక్కు కలిగి (ఒక సభ్యురాలికి/సభ్యునికి ఒక ఓటు) ఉంటారు. మరియు ఇతర స్థాయిలలోని సహకార సంఘాలు కూడా ప్రజస్వామ్య పద్ధతిలో ఏర్పాటు చేయబడుతాయి.

**3వ సూత్రము: సభ్యులచే ఆర్థిక నిర్వర్తన:**

సభ్యులు తమ సంఘ మూలధనానికి తమ వంతు చెల్లించుట మరియు ప్రజాస్వామ్య పద్ధతిలో నియంత్రించుట చేస్తారు. సాధారణంగా, అందులో కనీసం కొంత భాగమైనా సంఘ ఉమ్మడి ఆస్తి/సొత్తు అయి ఉంటుంది. సభ్యత్వం పొందటానికి షరతుగా పెట్టిన వాటాధనంపై, ఉంటే/ఇస్తే, సభ్యులకు పరిమితంగా పరిహారం ఇవ్వబడుతుంది. సభ్యులు క్రింద పేర్కొన్న ఏ ప్రయోజనాలకైనా మిగులును కేటాయిస్తారు.

- సంఘ అభివృద్ధి కొరకు ఇది నిధుల ఏర్పాటు ద్వారా కావచ్చు. ఇందులో కనీసం కొంత భాగం అవిభాజక మొత్తమై (పంచటానికి వీలులేనిదై) ఉంటుంది.
- సభ్యులు సంఘంతో చేసిన లావాదేవీల నిష్పత్తిలో వారికి పంపిణీ మరియు
- సభ్యులు ఆమోదించిన ఇతర కార్యక్రమాల నిర్వహణకు.

**4వ సూత్రము: స్వతంత్ర ప్రతిపత్తి మరియు స్వేచ్ఛ:**

సభ్యులచే నియంత్రించబడే స్వతంత్ర ప్రతిపత్తిగల స్వయం సహాయక సంస్థలు సహకార సంఘాలు. ప్రభుత్వంతో సహా ఇతర సంస్థలతో ఏమైనా ఒప్పందాలు కుదుర్చుకుంటే లేదా బయటి వనరుల నుండి మూలధనం సమకూర్చుకుంటే సంఘ స్వతంత్ర ప్రతిపత్తికి, సభ్యులచే ప్రజాస్వామిక నియంత్రణకు భంగం కలుగని షరతులపై ఇట్టి ఒప్పందాలు చేయబడుతాయి.

**5వ సూత్రము: విద్య, శిక్షణ మరియు సమాచారం:**

తమ సంఘ అభివృద్ధికి స్ఫూర్తివంతంగా పాటుపడుటకై సభ్యులకు, ఎన్నుకొనబడిన ప్రతినిధులకు, నిర్వాహకులకు, ఉద్యోగులకు సహకార విద్య, శిక్షణను ఏర్పాటు చేస్తాయి/ఇస్తాయి. సంఘ స్వభావంను గురించి, ప్రయోజనాలను గురించి ప్రజలతో ముఖ్యంగా యువతతో, ప్రజలను ప్రభావితం చేయగల నాయకులతో సంఘ సమాచారాన్ని పంచుకుంటాయి.

**6వ సూత్రము: సహకార సంఘాల మధ్య సహకారం:**


సహకార సంఘాలు స్థానిక, జాతీయ, ప్రాంతీయ, అంతర్జాతీయ వ్యవస్థలతో కలిసి పనిచేయుట ద్వారా తమ సభ్యులకు సమర్థవంతంగా సేవలు అందించుట, సహకారోద్యమంను బలపరుచుట చేస్తాయి.

**7వ సూత్రము: సమాజం గురించి చింతన:**

తమ సభ్యులు ఆమోదించిన విధానాల ద్వారా తమ సమాజం యొక్క అభివృద్ధి కొనసాగేరీతిలో ఉండునట్లు పని/కృషి చేస్తాయి.

(20–23 సెప్టెంబర్ 1995లో ఇంగ్లాండులోని మాంచెస్టర్‌లో జరిగిన 31వ అంతర్జాతీయ సహకార కాంగ్రెస్ చేత మరియు అంతర్జాతీయ సహకార సమితి (ఐ.సి.ఎ.) యొక్క మహాసభ చేత ఆమోదించబడినది.)

# స్వకృషి సహకార ఉద్యమ పరిధి




| | |
|---|---|
| ■ | మహిళా పొదుపు సమితులు - 33 |
| ▲ | పురుషుల పొదుపు సమితులు - 25 |